క్లుప్తంగా

మాజీ మంత్రి 'పంతం'కు నివాళి



పంతం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పెద్దాపురం: మండలంలోని కాండ్రకోటలో మాజీ మంత్రి పంతం పద్మనాభం 24వ వర్ధంతి సందర్భంగా జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు బుధవారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంత అభివృద్ధికి పద్మనాభం చేసిన కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భద్రరావు, పల్లా గంగారావు, గంటా రామస్వామి, జోకా నానాజీ, గవరసాని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హుండీల ఆదాయం రూ.17.62 లక్షలు



మరిడమ్మ ఆలయంలో హుండీల సొమ్ము లెక్కిస్తున్న ఆసాదులు, భక్తులు

పెద్దాపురం: పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆలయానికి హుండీల ద్వారా 38 రోజులకు గాను రూ.17,62,685 ఆదాయం సమకూరినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్ రామ్మోహనరావు తెలిపారు. బుధవారం ఆలయ ట్రస్టీ చింతపల్లి బ్రహ్మాజీ, పెద్దాపురం డివిజనల్ ఇన్‌స్పెక్టర్ చల్లా ఉదయ్‌బాబు నాయుడు, కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం ఈఓ టీవీ సూర్యనారాయణల సమక్షంలో ఆసాదులు, భక్తజన మండలి సభ్యులు హుండీలను లెక్కించారు.

సంక్షేమంతో సురక్షిత పాలన



అమీనాబాద్‌లో ధ్రువపత్రాలను అందజేస్తున్న నాయకులు

కొత్తపల్లి: రాష్ట్ర ప్రజలకు సంక్షేమంతో పాటు సురక్షితమైన పాలనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని సర్పంచ్ నక్కా మణికంతబాబు అన్నారు. మండలంలో అమీనాబాద్ గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అబ్రహం లింకన్, ఈఓ పీఆర్డీ భాస్కరరావు, డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాస్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌డీఓ నారాయణమూర్తి

సామర్లకోట: మండల పరిధిలో మంజూరైన సచివాలయ, రైతు భరోసా, హెల్త్ సెంటర్లు తదితర ప్రభుత్వ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని డీఎల్‌డీఓ పి.నారాయణమూర్తి అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని ఇంజినీరింగ్ శాఖ అధికారులు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి చేసిన పనులకు బిల్లులు వేగంగా చెల్లిస్తున్నా పనుల్లో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. పాఠశాలలు తెరిచే నాటికి నాడు–నేడు పనులు పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్నాయని ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.శ్రీలలిత, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు బీవీఎస్ మూర్తి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు భాస్కర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురికి జరిమానా

సామర్లకోట: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి బుధవారం కోర్టుకు పరచగా ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారని సీఐ కె.దుర్గాప్రసాద్ తెలిపారు. పెద్దాపురానికి చెందిన బొండపల్లి రాంబాబు, కొవ్వాడకు చెందిన మదీనా సురేష్, ఉండూరుకు చెందిన నార్ల సోమరాజులకు కోర్టు జరిమానా విధించిందన్నారు.

వలంటీర్లు.. సంక్షేమ సారథులు..

ఇంటి ముంగిటకే పథకాల అందజేత



వలంటీరు వ్యవస్థ రాక తరువాత ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం ప్రజల ఇంటి ముంగిటకే చేరుతుంది. అందుకే వలంటీర్ వ్యవస్థపై ఇతర రాష్ట్రాలు సైతం ప్రశంసలు కురిపించాయి. అలాంటి వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి లబ్ధిదారులంతా చేతులెత్తి మొక్కుతున్నారు. వలంటీర్లు లేకపోతే ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందజేయడం కత్తి మీద సామేనంటున్నారు. అలాంటి వలంటీర్లపై పవన్‌కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని వలంటీర్లే కాదు సామాన్య ప్రజానీకం సైతం ఖండిస్తున్నారు. ఇంటింటా కుటుంబ సభ్యుల్లా మారిపోయిన వలంటీర్ వ్యవస్థ గురించి ప్రజలు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలివీ.. – సామర్లకోట

సొంతింటి కల నెరవేర్చారు



మాకు ఇల్లు లేక రోడ్డు మార్జిన్‌లో పాక వేసుకొని జీవించేవాళ్లం. వలంటీరు దేవుడిలా వచ్చి ఇంటి స్థలం ఇప్పించారు. జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించుకోవడానికి రుణం అందేలా చూసి సొంతింటి కల నెరవేర్చారు. దీనంతటికీ కారణమైన మా వలంటీర్‌ను మరిచిపోలేం. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వలంటీరు వ్యవస్థను మాలాంటి పేదల కోసమే తెచ్చారు.

– బత్తుల లక్ష్మి, జగనన్న కాలనీ లబ్ధిదారు, పవర, సామర్లకోట మండలం

విద్యా దీవెనతో ఉన్నత చదువులు



ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన జగనన్న విద్యా దీవెన మా పిల్లల ఉన్నత విద్యకు దోహదపడుతుంది. ఈ పథకం లేకపోతే ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా మా పిల్లల్ని ఏదో పనిలో పెట్టాల్సి వచ్చేది. 2021 నుంచి విద్యా దీవెన ఏటా వస్తుంది. ఈ పథకంపై మాకు అవగాహన లేదు. వలంటీర్ వచ్చి వివరించి విద్యా దీవెన అందేలా చేశారు. అంతేకాదు ఇల్లు లేని మాకు జగనన్న కాలనీలో ఇల్లు కట్టుకునేందుకు వలంటీర్ సహకరించారు.

– అలమూరి దుర్గ, లబ్ధిదారు, పవర, సామర్లకోట మండలం

కరోనా కాలంలోనూ సేవ



కరోనా సమయంలో మా వలంటీర్ తోట వీరబాబు సేవలు ఇప్పటి వరకు మర్చిపోలేకపోతున్నా. పింఛన్ ఇచ్చినపుడల్లా ఇళ్ల వద్దకు వచ్చి కరోనా సమయంలో తాతా.. మాత్రలు తీసుకో.. పింఛను డబ్బులు జాగ్రత్త అంటూ చెప్పేవాడు. మాయదారి కరోనా ఇంటి వారిని సైతం నమ్మకుండా ఉన్న సమయంలో మా ఇంటి వద్దకు వచ్చి మందులు, కరగాయలు ఇచ్చాడు.

– ఎం.సత్తిబాబు, ఉప్పాడ

నిజాయితీగా సేవ చేశారు

ఉప్పాడకు చెంది వలంటీర్ వీరబాబు నిజాయితీగా సేవలందిస్తున్నారు. ఇతనికి కేటాయించిన 50 ఇళ్లలో మర్యాదగా ప్రవర్తించేవారు. కరోనా సమయంలో ధైర్యంగా బయటికి వచ్చి తన పరిధిలోని లబ్ధి దారులకు సేవలు అందించారు. వికలాంగులకు, వృద్ధులకు పింఛన్ పంపిణీ చేయడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అవసరమైన మందులను అందజేశారు. వారికి ఏ అవసరం వచ్చినా కుటుంబ సభ్యుడిలా వచ్చి సేవలు చేశాడు.

– సురేష్, పింఛను లబ్ధిదారు, ఉప్పాడ

సేవల్లో లయన్స్ క్లబ్ ముందంజ



లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో మాట్లాడుతున్న డాక్టరు బాదం బాలకృష్ణ

సామర్లకోట: పేద ప్రజలకు సేవలందించడంలో లయన్స్ క్లబ్ ముందంజలో ఉందని లయన్స్ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ డాక్టరు బాదం బాలకృష్ణ అన్నారు. స్థానిక నీలమ్మ చెరువు వద్ద ఉన్న లయన్స్ క్లబ్ భవనంలో సామర్లకోట–శ్రీభీమేశ్వర లయన్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షునిగా ఎంపికైన కానుబోయిన విజయకృష్ణ, కార్యదర్శిగా ఎస్ఆర్‌వై ప్రసాద్, కోశాధికారిగా బడుగు బాబిలచే ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉప గవర్నర్ ఈదల ఈశ్వరకుమార్, క్లబ్ అధ్యక్షురాలు ఎస్.సుధారాణి, జిల్లా చైర్మన్ చిత్తూలూరి వీర్రాజు, రీజనల్ చైర్మన్ చిత్తూలూరి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యం

- ఎమ్మెల్యే పెండెం దొరబాబు
- పిఠాపురంలో గడప గడపకూ



పిఠాపురం వెలంపేటలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే పెండెం దొరబాబు

పిఠాపురం: సీఎం జగన్ ఏ పథకం ప్రవేశ పెట్టినా అది కేవలం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. పిఠాపురం 13వ వార్డు సచివాలయం వెలంపేటలో బుధవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. అధికారులు ప్రజా ప్రతినిధులతో కలసి వార్డులో పర్యటించిన ఆయన ప్రతి ఇంట్లో వారినీ పలకరించి వారికి అందుతున్న పథకాలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు టీడీపీ హయాంలో ఏ పథకమైనా అందాలంటే జన్మభూమి కమిటీలు టీడీపీ నేతల సిఫార్సులు ఉంటే తప్ప వచ్చేవి కాదన్నారు. అలాంటి పైరవీలకు చెక్ పెడుతూ నేరుగా లబ్ధిదారులకే పథకాలు అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. ప్రజల చెంతకే పాలనను తీసుకురావడం కోసమే గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను ఆచరణలోకి తీసుకువచ్చారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే వాటిని రద్దు చేస్తామంటున్నారని, అంటే టీడీపీ వారికి ప్రజల చెంతకు పాలన వెళ్లడం ఇష్టం లేదని అర్థమవుతోందన్నారు. సీఎం జగన్ అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తు ప్రజల పక్షపాతిగా కేవలం సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే దొరబాబు వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



గడప గడపకూ కార్యక్రమంలో స్థానికులతో మాట్లాడుతున్న దవులూరి దొరబాబు

పెద్దాపురం : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. పెద్దాపురం పట్టణంలోని 3, 28, 29 వార్డుల పరిధిలో బుధవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళాభివృద్ధి, విద్యాభివృద్ధి, రైతు సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల వల్ల బడుగు, బలహీన వర్గాల కుటుంబాల్లో వెలుగులు నిండుతున్నాయని చెప్పారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, వైస్ ఎంపీపీ మిరియాల రాజా, మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, కౌన్సిలర్లు జి.విజయలక్ష్మి, విడదాసరి రాజా, ఆరెళ్ళి వీర్రాఘవులు, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, నాగబోయిన రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సైరన్లతో ఉలిక్కిపడ్డ ఉప్పాడ

- ఆందోళన చెందిన స్థానికులు
- సాగర్ కవచ్ మాక్‌డ్రిల్ నిర్వహించిన పోలీసులు



ఉప్పాడ తీరంలో సాగర్ కవచ్ నిర్వహిస్తున్న పోలీసులు

కొత్తపల్లి: ఆహ్లాదకరమైన వాతావరణంతో సముద్రపు అలల సవ్వడితో ప్రశాంతంగా ఉండే ఉప్పాడ సాగరతీరం పోలీసుల సైరన్లతో ఒక్క సారిగా ఉలిక్కి పడింది. ఉప్పాడ శివారు ఎస్పీజీఎల్ నుంచి పొన్నాడ శివారు కోనపాపపేట వరకూ పోలీసులు తీరప్రాంతాన్ని పోలీసులు జల్లెడ పట్టారు. బుధవారం పిఠాపురం సీఐ శ్రీనివాస్, కొత్తపల్లి ఎస్సై రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు సంఘ విద్రోహ, ఉగ్ర చర్యలపై ముమ్మర గాలింపు చేపట్టారు. కొత్తపల్లి, పిఠాపురం, పిఠాపురం రూరల్, గొల్లప్రోలుకు చెందిన సుమారు 34 మంది పోలీసులు గస్తీ నిర్వహించారు. ఈ పరిస్థితులను గమనిస్తున్న స్థానికులు ఒకింత భీతావహులయ్యారు. ఇదంతా పోలీసులు నిర్వహిస్తున్న సాగర్ కవచ్ మాక్‌డ్రిల్ అని తెలుసుకుని తేరుకున్నారు. 2 రోజుల పాటు నిర్వహించే ఈ మాక్‌డ్రిల్‌లో డమ్మీ ఉగ్రవాదులు తీరప్రాంతానికి చేరుకునే సమయంలో వారిని గుర్తించి పట్టుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. అలాగే ఉగ్రవాదులను గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత మత్స్యకారులపై ఉంటుందని పోలీసులు తెలిపారు.

అమీనాబాద్‌లో వైద్య బృందం పర్యటన



కుక్కకాటుకు గురైన వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుంటున్న వైద్య సిబ్బంది

కొత్తపల్లి: మండలంలోని అమీనాబాద్‌లో ఇటీవల ఒక వ్యక్తి కుక్కకాటుకు గురై మృతి చెందడం, మరో 13 మంది అదే కుక్కకాటుకు గురవడంతో స్థానిక ఆరోగ్య కేంద్రంలో బాధితులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ నేపథ్యంలో బుధవారం కాకినాడ రంగరాయ వైద్య సిబ్బంది, కాకినాడ ప్రభుత్వాస్పత్రి సిబ్బంది గ్రామంలో పర్యటించి బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కొత్తపల్లి వైద్యాధికారి మౌనిక ఆధ్వర్యంలో తీసిన రక్త నమూనాలను హైదరాబాద్, బెంగళూరు ల్యాబ్‌లకు పంపించనున్నట్టు రంగరాయ వైద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు.

జగనన్న సురక్షతో సత్ఫలితాలు : ఎమ్మెల్యే పెండెం



సామర్లకోట మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేసిన దవులూరి దొరబాబు



పిఠాపురం డ్రైవర్స్ కాలనీలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే పెండెం దొరబాబు



సత్కారం అందుకున్న వలంటీర్లతో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దొరబాబు

పిఠాపురం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న జగనన్న సురక్ష మంచి ఫలితాలను ఇస్తోందని ఎమ్మెల్యే పెండెం దొరబాబు తెలిపారు. స్థానిక డ్రైవర్స్ కాలనీలో, పిఠాపురం మండలం వెల్దుర్తిలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడుతూ వివిధ కారణాలతో ఆగిపోయిన సర్టిఫికెట్లు ఈ కార్యక్రమం ద్వారా ఉచితంగా ఒక్క రోజులో ఇస్తున్నారన్నారు. దీంతో గ్రామాల్లో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని ఈ నెలాఖరుకల్లా అన్ని గ్రామాల్లో జగనన్న సురక్ష ద్వారా ఏ ఒక్కరికి సమస్య అనేది లేకుండా చేయడమే ధ్యేయంగా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. అందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో పలువురు వైఎస్సార్ సీపీ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

చారిత్రాత్మక నిర్ణయం : దవులూరి

పెద్దాపురం: అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం చారిత్రాత్మక నిర్ణయమని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మండలంలోని వడ్లమూరులో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ పెంకే సత్యవతి, జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, వైస్ ఎంపీపీలు కంటే వీరప్రభావతి, మిరియాల రాజా, తహసీల్దార్ వి.జితేంద్ర, కంటే వీర్రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

సురక్షను సద్వినియోగం చేసుకోండి

స్థానిక అంబేడ్కర్ భవనంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ తులసీ మంగతాయారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, కౌన్సిలర్లు సత్యభాస్కర్, ఆరెళ్ళి వీర్రాఘవులు, విడదాసరి రాజా తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో వలంటీర్ల పాత్ర కీలకం

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో గ్రామ వలంటీర్ల పాత్ర ఎంతో కీలకమని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మండలంలోని వడ్లమూరులో గ్రామ వలంటీర్లకు సేవా పురస్కారాల ప్రదానోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు వలంటీర్లనుద్దేశించి మాట్లాడుతూ గ్రామ వలంటీర్లు సేవా సైనికులని కొనియాడారు. రాష్ట్రంలో ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను చేరవేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. అందుకు తగ్గట్టుగానే వలంటీర్లు ప్రభుత్వ పథకాలను లబ్ధిదారుల ఇంటికి అందిస్తూ సైనికుల్లా పనిచేస్తున్నారని అభినందించారు. అనంతరం ఆయన సచివాలయ వలంటీర్లను ప్రశంసాపత్రాలు, మెడల్స్‌తో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెంకే సత్యవతి, జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, వైస్ ఎంపీపీ కంటే వీరప్రభావతి, మిరియాల రాజా, నల్లల గోవిందు, లక్కాకుల కృష్ణ, సుందరెడ్డి రాజు, తహసీల్దార్ జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

స్థానికేతరుల వల్లే నియోజకవర్గం అభివృద్ధికి దూరం

సామర్లకోట: పెద్దాపురం నియోజకవర్గం స్థానికేతరుల పాలనతో అభివృద్ధికి దూరమైందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జరిగిన 15, 16 వార్డుల జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన నిమ్మకాయల చినరాజప్ప రామేశ్వరం కొండను దోచుకోవడం తప్ప ఏమీ చేయలేదని ఆరోపించారు. ప్రజలకు అందుబాటులో ఉండే తనకు ఎమ్మెల్యేగా అవకాశమిస్తే ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకునేలా పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి, వైస్‌చైర్మన్ ఉజా జాన్‌మోజెస్, మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, కౌన్సిలర్ ఆవాల లక్ష్మీనారాయణ, జగనన్న సురక్ష పట్టణ కన్వీనర్ ఇరుసుమల్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

151 సర్టిఫికెట్ల అందజేత

సామర్లకోట: మండల పరిధిలో నవర గ్రామంలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు చేతుల మీదుగా 151 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, ఎంపీడీఓ కె.శ్రీలలిత, తహసీల్దార్ ఎస్ఎల్‌వీ కుమారి, సర్పంచ్ దమ్మాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ రామారావు మృతి

పెద్దాపురం: పట్టణ మాజీ కౌన్సిలర్ ఆకుల రామారావు(82) అనారోగ్యంతో బుధవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ఆయన ఇంటికి చేరుకుని మృతదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. రామారావుకు భార్య, నలుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు. రామారావు కుమారుడు బాపూజీ వైఎస్సార్ సీపీ కౌన్సిలర్‌గా కొనసాగుతున్నారు. సంతాపం వ్యక్తం చేసినవారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, కౌన్సిలర్లు ఆరెళ్ళి వీర్రాఘవులు, విడదాసరి రాజా తదితరులున్నారు.

పైప్‌లైన్లు బాగుచేయరూ...



తాగునీటిలో కనిపిస్తున్న క్రిమి కీటకాలు

కొత్తపల్లి: స్థానిక పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు రోగాల బారినపడుతున్నారు. కుళాయి నీటిలో క్రిమి కీటకాలు జలగలు వస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. పైప్‌లైన్లు పాడై తాగునీరు రంగు మారి దుర్వాసన వస్తోందని వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. ప్రధాన పైప్‌లైను డ్రైనేజీల కింద ఉండడం, పలుచోట్ల లీకుల వల్ల ఈ పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కుటుంబ సంక్షేమ చెక్కు పంపిణీ

సామర్లకోట: స్థానిక అల్లంవారివీధిలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు ఊరదాసు కల్యాణి ఇటీవల మృతి చెందడంతో యుటీఎఫ్ కుటుంబ సంక్షేమ పథకంలో చెక్కును బుధవారం సాయంత్రం అందజేశారు. యుటీఎఫ్ పట్టణ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజా, శ్రీనివాసుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు రూ.3 లక్షల చెక్కును కల్యాణి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు పి.గిరిధర్ గోపాలరావు, ఎం.నాగేశ్వరరావు, శంకర్, లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు సకాలంలో రుణాలివ్వాలి

సామర్లకోట: కౌలు రైతులకు సకాలంలో రుణాలందేలా చూడాలని మండల వ్యవసాయాధికారులు కోరారు. బుధవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంకు అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో వ్యవసాయాధికారి ఐ.సత్య మాట్లాడుతూ కౌలు రైతుల జాబితాలను బ్యాంకు అధికారులకు అందజేస్తున్నామని, ఆ జాబితాల ఆధారంగా రుణాలివ్వాలన్నారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి పశుకిసాన్ కార్డులపై రుణాలివ్వాలని పశువైద్యాధికారి ప్రసాద్ కోరారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడీ తాతయ్య, వివిధ బ్యాంకుల అధికారులు, డీఆర్‌డీఏ ఏపీఎంలు పాల్గొన్నారు.

అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

సామర్లకోట: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం జరిగిన అధికారుల సమీక్షలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సరఫరా, పారిశుధ్యం మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. జగనన్న సురక్ష ప్రభుత్వ కార్యక్రమమైనా అధికారులు తనను ఆహ్వానించలేదని, ప్రొటోకాల్ ఉల్లంఘనపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, డీఈ హుస్సేన్, ఏఈ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టరు పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.